MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 9 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కాసుల వేట ప్రజారోగ్యంతో ఆట

- జిల్లాలో పెట్రేగిపోతున్న 'కల్తీ' మాఫియా
- రోజుకు రూ. కోట్లలో అక్రమ వ్యాపారం....
- నామమాత్రంగా ఆహారభద్రతా శాఖ తనిఖీలు

కల్తీ.. కల్తీ... ఆహారపదార్థాలు, వస్తువులు, నూనె, ఔషధాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పెట్రోల్, మద్యం వంటి ఇలా ప్రతి ఒక్కటీ కల్తీ అవుతోంది. పట్టణం, గ్రామీణ ప్రాంతమనే తేడా లేకుండా కల్తీ మాఫియా విజృంభించి ప్రజల ప్రాణాలను హరించే విధంగా కాలకుటవిషాన్ని విరజిమ్ముతున్నది.

2లో

## మహిళల అక్రమ రవాణా గుట్టు రట్టు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):

మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో గల్ఫ్‌దేశాలకు మహిళలను అక్రమంగా తరలిస్తుండగా గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు బాధిత మహిళలు ఇచ్చిన వివరాల ప్రకారం పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆదివారం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన నిందితుడిని అరెస్టు చేశారు. ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు సీఐ బాలరాజు వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలానికి చెందిన లంకపల్లి మేరి నాలుగు నెలల క్రితం అదే జిల్లాకు చెందిన ఆకుమర్తి సత్యనారాయణ అనే ఏజెంట్‌ను సంప్రదించి తనకు మస్కట్‌లో ఉద్యోగం ఇప్పించాలని కోరింది. దీంతో సదరు ఏజెంట్ వర్క్‌వీసా, పీఓఈ సర్టిఫికేట్, మెడికల్ క్లియరెన్స్ ఇప్పిస్తానంటూ సదరు మహిళకు హామీ ఇచ్చాడు. పాస్‌పోర్టు గడువు ముగియడంతో కొత్తపాస్‌పోర్టు సైతం ఇప్పిస్తానని తెలిపాడు. కాగా ఈనెల 5న ఏజెంట్ సత్యనారాయణ, మేరితో పాటు కొండలమ్మ అనే మరో మహిళతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు.

## రూ.8 వేల లాభం చూపి.. కోటి కొట్టేశారు..

- సైబర్ వలలో ప్రైవేటు ఉద్యోగి, వైద్యురాలు
- ట్రేడింగ్ పేరుతో రూ. 1.44 కోట్ల టోకరా
- ఛార్జింగ్ స్టేషన్‌పేరిట రూ. 29 లక్షలు బురిడీ





## చేపమందు కోసం పోటెత్తారు

- ప్రజలతో కిక్కిరిసిన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్
- అరకొర ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తి
- క్యూలైన్‌లో నిలబడిన 75 ఏళ్ల వృద్ధుడి మృతి
- ఆహారం సైప్లై చేసిన స్వచ్ఛంద సంస్థలు

# 'కాసుల' వేట... ప్రజారోగ్యంతో ఆట

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** కల్తీ.. కల్తీ... ఆహారపదార్థాలు, వస్తువులు, నూనె, ఔషధాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పెట్రోల్, మద్యం వంటి ఇలా ప్రతి ఒక్కటీ కల్తీ అవుతోంది. పట్టణం, గ్రామీణ ప్రాంతమనే తేడా లేకుండా కల్తీ మాఫియా విజృంభించి ప్రజల ప్రాణాలను హరించే విధంగా కాలకుటవిషాన్ని విరజిమ్ముతున్నది. ఆహార పదార్థాలు, వస్తువులు, పప్పు దినుసుల కొనుగోలు సమయంలో అసలైనది ఏదో... నకిలీది ఏదో తేల్చుకోలేని పరిస్థితిలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన ఆహారభద్రత (ఫుడ్‌సేఫ్టీ), విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా కల్తీ మాఫియా రెచ్చిపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణం, గ్రామం అనే తేడాలేకుండా అంతటా కల్తీ మాఫియా విజృంభిస్తున్నది. కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లాలో కోట్ల రూపాయలు కల్తీ వ్యాపారం జరుగుతున్నది. కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తూ ప్రమాదకరమైన వ్యాధుల బారినపడుతున్నారు. అక్రమ కల్తీ, నకిలీ దందాలను అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో కల్తీ మాఫియా తన దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నది. కల్తీ ఆహార పదార్థాలు, వస్తువులు విక్రయిస్తున్న వ్యాపారులపై నామమాత్రంగా కేసులు నమోదు చేసి, జరిమానాలతో సరిపెడుతున్నారనే విమర్శలున్నాయి.

**కరీంనగర్ కేంద్రంగా..**

కరీంనగర్‌లో ఇటీవల విజిలెన్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, కొంత కాలం కిందట కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కల్తీ తినుబండారాల దందా వెలుగు చూసింది. గతంలోనూ నాసిరకం పప్పు దినుసులు, పశువుల కొవ్వుతో తయారైన వనస్పతి నూనె, కల్తీ ఇంజన్ ఆయిల్, నకిలీ డిస్టిల్డ్ వాటర్, నకిలీ వాహన విడి భాగాలు, కల్తీ పెట్రోల్, డీజిల్ ఇలా పలు వస్తువులకు నకిలీ లను అధికారులు పట్టుకున్నారు. కరీంనగర్‌లో శుక్రవారం పలు హోటళ్లు, బేకరీలు, ఇతర ఆహార తయారీ కేంద్రాలను గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పి రోహిత్‌రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి అంకిత్‌రెడ్డిల బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో జగిత్యాల రోడ్‌లోని 'విశ్వ కేక్ జోన్'లో కృత్రిమ రంగుల వాడుతున్నట్లు గుర్తించారు. కేక్‌లు, ఇతర బేకరీ పదార్థాలలో గడువు ముగిసిన రంగులు వాడుతున్నట్లు వెల్లడైంది. కిచెన్ అపరిశుభ్రంగా ఉంది. 10 వేల విలువైన గడువు ముగిసిన వస్తు, పదార్థాలను చెత్తబుట్టలో పడేశారు. కన్వెక్షనరీ కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. విశ్వ కేక్ జోన్‌పై జరిమానా విధించేందుకు కేసు నమోదు చేయనున్నట్లు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు.

**నేడు సురక్షిత ఆహార దినోత్సవం...**

ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం ప్రతి ఏడాది జూన్ 7న జరుపుకుంటారు. ఆహారభద్రత గురించి అవగాహన కల్పించేందుకు, ఆహార సంబంధిత వ్యాధులు, ఆరోగ్య సమస్యలను నివారించేందుకు, ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సురక్షిత ఆహారం కోసం అవసరమైన చర్యలను తీసుకునేందుకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధుల కారణంగా ప్రతి ఏడాది 600 మిలియన్‌ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రతి సంవత్సరం 4.20 లక్షల వరకు మరణాలు సంభవిస్తాయని అంచనా. 2025 ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం థీమ్ 'ఆహార భద్రత'- సైన్స్ ఇన్ యాక్షన్. ఆహార జీవిత చక్రంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో సైన్స్ పోషించే పాత్రను ఈ థీమ్ తెలుపుతుంది.

# చేపమందు కోసం పోటెత్తారు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బత్తిని కుటుంబం నిర్వహించే చేపమందు ప్రసాదం పంపిణీకి ఆదివారం ప్రజలు పోటెత్తారు. అయితే ప్రభుత్వ యంత్రాంగం చేపమందు ప్రసాదం కోసం విచ్చేసే ప్రజలకు అరకొర ఏర్పాట్లు చేపట్టడంతో ఇబ్బందులు తప్పలేదు. మత్స్యశాఖ అధికారులు 35 కౌంటర్లను ఏర్పాటుచేసి చేపమందు ప్రసాదం పంపిణీ చేపట్టారు. కాగా ఈ ప్రసాదం పంపిణీలో క్యూలైన్లలో నిలిచి ఉన్న 75 ఏండ్ల వృద్ధుడు గుండె పోటుతో పడిపోగా అక్కడే ఉన్న వైద్య శిబిరానికి తరలించి అత్యవసర వైద్య చికిత్స, సీపీఆర్ అందించినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే అతడు మృతి చెందాడు. మరోవైపు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాదం పంపిణీ కోసం విచ్చేసిన ప్రజలకు ఆహారం అందించి మానవత్వాన్ని చాటుకున్నాయి. రాత్రి 7 గంటల వరకు 47వేల చేప పిల్లల ప్రసాదం పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

**ఆస్తమా తగ్గుతుందని నమ్మకం..**

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేపమందు ప్రసాద పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మధు యాష్కీ, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బత్తిని కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం చాప ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మృగశిర కార్తి రోజు చేప ప్రసాదం తినడం వల్ల ఆస్తమా వ్యాధి తగ్గుతుందని చాలామంది నమ్మకమని అన్నారు. 48 గంటలు నిరంతరాయంగా బత్తిని కుటుంబ సభ్యులతో పాటు అన్ని శాఖలు పనిచేస్తున్నాయని అన్నారు.

**బత్తిన సోదరులు నా సతీమణి బంధువులు..**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చేపమందు ప్రసాదం కోసం గతంలో తన సతీమణి కుటుంబం ఢిల్లీ నుంచి వచ్చి చేపమందు తీసుకున్నారని గుర్తుచేశారు. బత్తిని కుటుంబం తన సతీమణి బంధువులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ, కర్ణాటక ఎమ్మెల్సీ మంజునాథ్, కార్పొరేటర్ రాఖీ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, శ్రీనివాసు మాట్లాడుతూ.. ఒక్కో చేప ధర 40 రూపాయలుగా టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

గతేడాది 60 వేల చేప పిల్లలను విక్రయాలు చెపట్టామని.. ఈ ఏడాది అంతే సంఖ్యలో ఇంచుమించు విక్రయాలు జరగవచ్చని వారు తెలిపారు.కాగా ఎగ్జిబిషన్ మైదానంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిటీ జాయింట్ పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ జాన్ డీసీపీ శిల్పవల్లి, అదనపు డీసీపీ ఆనంద్, అబిడ్స్ ఏసీపీ ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్లు భరత్ కుమార్, ఏడుకొండలు బందోబస్తును పర్యవేక్షించారు.

# రూ.8 వేల లాభం చూపి.. కోటి కొట్టేశారు..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ట్రేడింగ్‌లో మంచి లాభాలొస్తాయంటూ నమ్మించి సైబర్‌నేరగాళ్లు ఒక ప్రైవేట్ ఉద్యోగి వద్ద నుంచి రూ. 1.44 కోట్లు కొట్టేశారు. వివరాల్లోకి వెళితే-హస్తినాపురానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగికి గత నెల 3వ తేదీన సచితారెడ్డి అనే యువతి వాట్సాప్‌లో కాంటాక్ట్ అయ్యింది. తాను మార్కెట్ యాక్సెస్ కంపెనీలో పనిచేస్తున్నానని, ట్రేడింగ్ చేస్తున్నానని, నా వాలెట్లో భారీగా డబ్బు ఉంది, మీరు ట్రేడింగ్ చేసి డబ్బు సంపాదించుకునేందుకు ఇదే అవకాశమంటూ మాట్లాడింది. నమ్మిన బాధితుడు మొదట రూ. 50 వేలు పెట్టుబడిగా పెట్టాడు. ఒక్క రోజులోనే రూ. 8 వేల లాభం వచ్చింది. ఆ డబ్బును బాధితుడి ఖాతాలోకి డిపాజిట్ చేశారు. నేరగాళ్లు చెప్పినట్లు యాప్‌డౌన్‌లోడ్ చేసి అందులో అకౌంట్ తెరిచాడు, అందులో తనకు ఉన్న వ్యాలెట్‌లో తనకు వచ్చిన రూ. 8 వేల లాభాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టాడు. అయితే అవి విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దీనిపై కస్టమర్ కేర్‌కు ఫోన్ చేస్తే మీరు రూ. 8 వేల డ్రా చేస్తే మీ వ్యాలెట్ డ్యామేజ్ అవుతుందని, ప్రొఫైల్ దెబ్బతిట్టుందంటూ భయపెట్టించారు. మీ వ్యాలెట్‌లో ఎంత డబ్బు ఉంటే అంతా రుణం పొందే అవకాశాలు ముస్ముందు వస్తాయని దానిని దృష్టిలో పెట్టుకొని ట్రేడింగ్ చేయాలంటూ సూచనలు చేశారు. మే 6వ తేదీ నుంచి జూన్ 6 వరకు దఫ దఫాలుగా రూ. 1,44,20,000 కోట్లు బాధితుడు పెట్టుబడిగా పెట్టాడు. మీకు ఆమెరికా డాలర్లు అప్పుగా ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ బాధితుడి ఖాతాలో నకిలీ షేర్లు ట్రాన్స్‌ఫర్ చేసి బాధితుడి వద్ద నుంచి డబ్బు వసూలు చేశారు. అయితే తన డబ్బే వ్యాలెట్‌లో ఉన్నా దానిని విత్ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో పాటు ఇంకా పెట్టుబడి పెట్టాలని నేరగాళ్లు కోరుతుండడంతో అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**ఫ్రాంఛైజ్ ఇప్పిస్తామంటూ..**

టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్ ఫ్రాంఛైజ్ ఇప్పిస్తామంటూ ఓ డాక్టర్‌కు సైబర్‌నేరగాళ్లు రూ. 29 లక్షలు బురిడీ కొట్టించారు. గడ్డిఅన్నారానికి చెందిన ఓ వైద్యురాలు ఏప్రిల్ రెండో వారంలో ఇంటర్‌నెట్‌లో ఫ్రాంఛైజ్ ఆఫ్ టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం బ్రౌజింగ్ చేసి ఒక వెబ్‌సైట్‌ను గుర్తించింది. అందులో తన వివరాలు పొందు పరిచింది. రెండు రోజుల వ్యవధిలో తాను టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌నంటూ శ్రీవాస్తవ్ పేరుతో బాధితురాలికి ఫోన్ వచ్చింది. తనకు మూడు ఫ్రాంఛైజ్ కావాలంటూ ఆమె కోరింది. అయితే మీ దరఖాస్తును అప్రూవల్ చేశామని, అప్రూవల్ లెట్ బిజినెస్ డెవెపల్‌మెంట్ మేనేజర్ నుంచి మీకు వస్తుందంటూ సూచించారు. అప్రూవల్ లెటర్ బాధితురాలికి అందగానే ఫ్రాంఛైజ్ అమౌంట్ ఒక్కో దానికి రూ. 2.5 లక్షలు చెల్లించాలని ఇవి రిఫండబుల్ అని సూచించారు. దీంతో బాధితురాలు ఆ మొత్తాన్ని చెల్లించడంతో ఈ మెయిల్‌లో అగ్రిమెంట్ పేపర్ పంపించారు. ఆ తరువాత ఈవీ ఛార్జింగ్‌కు సంబంధించిన సామగ్రి, ఇన్సూరెన్స్ కోసం డబ్బులు వసూలు చేశారు. ఆ తరువాత మీకు బ్యాటరీల సామర్థ్యం ఎక్కువగా ఉన్న ఫ్రాంఛైజ్‌కు అనుమతిస్తామంటూ ఇలా రక రకాలుగా బాధితురాలి నుంచి రూ. 29,22, 900 లక్షలు సైబర్‌నేరగాళ్లు దోచేశారు. ఇంకా డబ్బు అడుగుతుండడంతో అనుమానం వచ్చి రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఆర్థిక ప్రణాళిక బడ్జెట్ పై అవగాహన పెంచుకోవాలి

ఎస్ ఎస్ టి కౌన్సిలర్: పి. మల్లేష్ యాదవ్

బ్యాంకుల్లో తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరు:ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని కళాకారుల బృందం చేత నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆర్థిక ప్రణాళిక బడ్జెట్ పై అవగాహన కలిగి ఉన్నప్పుడే దేశం ఆర్థికంగా ఉంటుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని బ్యాంకుల్లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సైబరు నేరాలకు గురైన వాళ్లు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి 24గం.లోపు ఫోన్ చేసి తెలియపరచాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డ్,ఈశ్రమ్ కార్డు,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన,సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన,ముద్ర యోజన,పీఎంఈపిజి లోన్లు అర్హులైన ప్రతి ఒక్కరు స్థానిక బ్యాంకులలో లబ్ధి పొందాలని ప్రతి ఒక ఖాతాదారుడు సిబిల్ స్కోర్ పై అవగాహన పెంచుకోవాలని బ్యాంకులలో లబ్ధి పొందే ఏ పథకాలకు సంబంధించిన సమాచారం అయినా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్లు ఉచిత సేవలు అందిస్తారని తెలిపారు.అనంతరం ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు, రైతులు తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరని సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే సబ్సిడీలు వర్తిస్తాయని ప్రతి ఒక్క ఖాతాదారులు బ్యాంకులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ నోముల ప్రవీణ్, ఎస్బిఐ ఎఫ్ఐ ఆకుల సాంబ,కళాజాత బృందం విజయ్,వివోఏలు జయమ్మ,కలమ్మ,పురుషోత్తం గ్రామస్తులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు, జ్ఞాపిక అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అర్చకులు చైర్మన్ తో ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వచనం అందించారు. జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం,బొబ్బల రాంరెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రవరం లింగస్వామి, , దూదల అశోక్ గౌడ్, రేముడాల మధు యాదవ్, దామనూరి ఈశ్వర్, జిట్టా మల్లేష్, అర్చకులు గోవిందు శర్మ, దుర్గేష్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజకులను ఎస్సీలో చేర్చుటపై దృష్టి సారించాలి ? గోపి రజక

అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి? మోహన్

కేంద్ర ప్రభుత్వం తక్షణమే లోక్ సభలో బిల్లు ప్రవేశపెట్టాలి? అశోక్



**వికారాబాద్,జూన్ 08(క్రైమ్ మిర్రర్):** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులవృత్తి ఒకే రిజర్వేషన్ కలిగి ఉండెట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గోపి రజక అన్నారు.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రములో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు సిహెచ్ మోహన్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా గోపి రజక , అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే ధోబీలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక అసమానతలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్సీ జాబితాలో ఉన్న 18 రాష్ట్రాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నాయి మిగతా 11 రాష్ట్రాలు అందుకు భిన్నంగా ఉండటం చేత కడు బీదరికంలో మగ్గుతున్నారని వాపోయారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గత అసెంబ్లీలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడిన మాటలను సాకారం చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం లోక్సభలో బిల్లు ఆమోదించి దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి రజక కులస్తులకు న్యాయం చేయాలని కోరారు. మండల సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , సి హెచ్.నాగేష్ ,ఎస్.నర్సిములు తదితరులు హాజరయ్యారు

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన షాబుద్దీన్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం రాజభవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ సమక్షంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా యూవజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షునిగా తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి అంచలంచలుగా ఎదుగుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గర్వించదగ్గ విషయమని షాబుద్దీన్ పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ యూవజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్ ఉన్నారు



# నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వెలిమినేడు గ్రామపంచాయతీ వర్కర్ మంకాల మల్లయ్య (54) అనారోగ్యం కూడా కారణంతోమృతి చెందడం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వెలిమినేడు గ్రామంలోని మల్లయ్య ఇంటికి నగేష్ ఆదివారం నాడు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు),ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెళ్లి మల్లయ్య మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.మల్లయ్యకు భార్య ,ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మల్లయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను,పంది నరేష్,నెలికంటి నర్సింహ్,అరూరి శంభయ్య, మామిడి రాములు, మేడి యాదయ్య, గోలి సాయికిరణ్ ,కూనూరు గణేష్,యూనియన్ మండల నాయకులు మంకాల బాలమ్మ,సత్తమ్మ , మల్లమ్మ,లలిత, యాదయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దేవదాసు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీకి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో చిట్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, కాటం వెంకటేష్ , బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్,ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు,ఇమ్రాన్,చోళ్ళేటి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# మాచన రఘునందన్..యాన్ అమేజింగ్ ఇండియన్

### అంతర్జాతీయ విజ్ఞాన పత్రిక సైన్టెక్ కితాబు



**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి:** పొగాకు నియంత్రణ లో అసాధారణ కృషి చేసిన మాచన రఘునందన్ కారణజన్ముడని అంతర్జాతీయ మాస పత్రిక సైన్టెక్నాల్ శ్లాఘించింది. ఈ విషయాన్ని "మాచన" ఆదివారం వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో ఉన్న వైద్యుల పరిశోధనలు ప్రచురించే పల్మనరీ మెడిసిన్ పత్రిక మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. పొగాకు నియంత్రణ కు కృషి చేస్తున్న వారి గురించి వివరాలు సేకరించింది. అలాగే కేన్సర్,క్యాన్సర్ చికిత్స కోసం కృషి చేస్తున్న వైద్యుల పరిశోధనల ను ప్రచురిస్తోంది. ఈ కోవ లో నే..పల్మనరీ మెడిసిన్ పత్రిక ప్రచురించిన "మాచన రఘునందన్ ద టుబాకో కంట్రోల్ మిషన్" అనే అంశం పై సైన్టెక్ (%ంఎఱఅత్‌వమిష్ణ%) సమీక్ష చేసింది. సమాజ హితం కోరుతూ ఒక వ్యక్తి పొగాకు నియంత్రణ కోసం ఓ సైనికుడు గా మారాడని ప్రస్తుతించింది. 20 ఏళ్లలో పొగాకు నియంత్రణ కు అలుపెరుగని, నిర్విరామ కృషి చేసిన మాచన రఘునందన్ సమాజ చికిత్స చేస్తున్న వైనం. అద్వితీయం, అమోఘం అని సైన్టెక్ కొనియాడింది. రఘునందన్ కృషి ని ప్రపంచ వ్యాప్తంగా అందరూ తెలుసుకోవాలని గూగుల్ లో సైతం పొందుపరచింది. ఇలా ఓ సామాన్యుడి అసామాన్య కృషి ని గూగుల్ వేదిక గా జన బాహుళ్యానికి చేరేలా ఉంచడం ఓ తెలుగు వ్యక్తి గా..రఘునందన్ అరుదైన ఘనత దక్కించుకున్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలిగింటి మధుసూదన్ రెడ్డి

### వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో హైదరాబాద్ రోడ్లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలిగింటి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాత ప్రవీణ్ కుమార్, జూలకంటి పాండురంగ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ , భాస్కర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలతో 18 మందికి ప్రాణం పోయవచ్చు

### తెలంగాణ శరీర అవయదాతల సంఘం ప్రధాన కార్యదర్శి జి.గురుప్రకాష్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 08:** హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో ఆదివారం నాడు మహిళా సంఘం భవనంలో శరీర అవయవదానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శరీర అవయదాతల సంఘం ప్రధాన కార్యదర్శి గురు ప్రకాష్ మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కెల్లా అవయవదానం గొప్పదని అన్నారు. ప్రమాదవశాత్తు ప్రాణం పోయే ముందు ఆ క్షతగాత్రుని అవయవాలు మరో 18 మంది ప్రాణాలు నిలబెట్ట గలవన్నారు. ఈ అవయవదానం పై అవగాహన లేక చాలా మంది ఆ అవయవాలతో పాటు శరీరాన్ని భూమిలో పూడ్చి పెట్టి మట్టి పాలు చేస్తున్నారని చెప్పారు. మరికొందరు అగ్నిలో పెట్టి బూడిద పాలు చేస్తున్నారు అని అన్నారు. అందుకే ఆదివారం నాడు నస్తీపూర్ గ్రామంలో యువతకు ఈ అవయవ దానంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ మాట్లాడుతూ.. యువత ఏడాదికి కనీసం 4 సార్లు రక్త దానం చేయాలన్నారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మీరిచ్చిన రక్తం వారికి 15 రోజుల జీవితాన్ని ఇస్తుందన్నారు. మరో వక్త తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ వెంకోబా మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులకు 5మందికి ఒక శరీరం అవసరం ఉంటే 50మందికి ఒక్క శరీరం దొరకడం లేదన్నారు. అందుకే యువతలో అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో శరీర అవయవదాతలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో తదుపరి మృగశిర కార్తె పండుగను పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు, ఇంగువ బెల్లం గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి అక్షయ, విఎఒ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, హనుమాన్ సేవా సంఘం భక్తులు, యువత, మహిళా సంఘం సభ్యులు, వృద్ధులు, దివ్యాంగులు, వాలంటీర్లు సాయిలు, మణిరత్నం, సాయి కుమార్, పాల్గొన్నారు.

# అయ్యా రేవంత్ రెడ్డి అన్న నాకు రావాల్సిన భూమి నష్ట పరిహారం నాకు ఇప్పించండి: రిటైడ్ ఆర్మీ ఆవేదన




**క్రైమ్ మిర్రర్ షాబాద్:** షాబాద్ మండలంలోని చందన వెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల 190 సర్వే నెంబర్ లో గల భూమిని ఒక రిటైర్ ఆర్మీకి కేంద్ర ప్రభుత్వం ఐదు ఎకరాలను కేటాయించడం జరిగింది. ఈ యొక్క భూమిని గత ప్రభుత్వం అభివృద్ధి నిమిత్తం తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం నిమిత్తం ఈ యొక్క భూమిని ఆక్యుపై చేసుకోవడం జరిగింది. దానికి గాను ఎకరాకు తొమ్మిది లక్షల రూపాయల నష్టపరిహారాన్ని రైతులకు అందించడం జరిగింది. కానీ 190వ సర్వే నెంబర్ లో గల రిటైర్ ఆర్మీ రెడ్డయ్యకు ఎలాంటి నష్టపరిహారం రాలేదని అలాగే తన నష్టపరిహారం గురించి కలెక్టర్ కు ఆర్డిఓకు,ఎమ్మార్వో కు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు చెందిన భూమిలో ఒక ప్రైవేటు కంపెనీ వాళ్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ద్వారా రేడయ్య రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు అయ్యా రేవంత్ రెడ్డి అన్న మేము పేదవారము మాకు ఎలాగైనా సరే నష్టపరిహారాన్ని అందించగలరని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి అన్న అని విన్న వించుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో మాకు తీరని అన్యాయం చేసిందని గత ప్రభుత్వ నాయకులు ఎంతోమంది పేద రైతుల డబ్బులను దోచుకున్నారని ఇప్పటికైనా వారిపై ఎంక్వయిరీ చేసి నిజమైన రైతులకు డబ్బులు ఇప్పించాలని కోరారు.

# బ్రహ్మ కమలం ఒక 'దైవిక పుష్పం..!!

### హిందూమతంలో విశిష్టమైన పువ్వు

### అద్భుతమైన పరిమళాలతో బ్రహ్మ కమలం

**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి:** బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం. ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత దీనికి ఉంది. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉంది. ఈ అరుదైన పుష్పం మండలంలోని సూరారం గ్రామంలోని పురోహితులు పనకంటి హనుమంత్ శర్మ గారి ఇంట్లో ఒకేసారి గుత్తులు గుత్తులుగా వికశించి చూపరులను ఆకట్టుకుంది. ప్రకృతిలో రకరకాల పువ్వులున్నాయి. అటువంటి పువ్వుల్లో ఒకటి బ్రహ్మ కమలం. ఈ పువ్వులకు హిందూ మతంలో పువ్వులకు విశిష్ట స్థానం ఉంది. హిమాలయాల్లో కనిపించే ఈ అరుదైన



మొక్కను ఇప్పుడు ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. మొగ్గ తొడిగిన తర్వాత రెండు, మూడు వారాలకు ఈ బ్రహ్మ కమలం వికశిస్తుంది. అయితే ఈ అరుదైన పుష్పం రాత్రి సమయంలో మాత్రమే వికశిస్తాయి. ఉదయం వాడిపోతాయి. అయితే బ్రహ్మ కమలాలు వికశించినప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉన్న ఈ బ్రహ్మ కమలం ఒకేసారి పదుల సంఖ్యలో వికశించి చూపరులను ఆకట్టుకున్నాయి.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుంది: భీమ్ భరత్

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** షాబాద్ మండలం లోని బొబ్బిలిగామ, మిద్దెంగూడ మరియు రుద్రారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లుకు శంకుస్థాపన చేసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ....గత పది సంవత్సరాల నుంచి పేదలకు గత ప్రభుత్వం ఎలాంటి ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని పేద ప్రజలకు మభ్యపెట్టి కాలం గడిపిందని ఎద్దేవా చేశారు కానీ ప్రజలు ఆ ప్రభుత్వాన్ని కూలదోసికాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ఆరు గ్యారంటీల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తుందని ఎవరు బాధపడొద్దని అందరికీ తప్పకుండా ఇండ్లు వస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అలాగే రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్స్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనఎస్ఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల పోలీసుస్టేషన్ సబ్ఇన్సపెక్టర్గా వాస ప్రవీణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట 1టౌన్ నుండి బదిలీ పై నూతనకల్ మండల ఎస్సైగా ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.




# ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేసిన డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా నందు నూతనంగా పోస్టింగ్ తీసుకొని 30 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన 18 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని అడ్మిషన్ పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందరూ స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు కోశాధికారి కే తిరుపతిరావు టీఎస్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ




ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలలో నూతనంగా జాయిన్ అయినా 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయింది

### మదన్ లాల్ కు నివాళులర్పించిన బహుజన నాయకులు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయిందని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రునాయక్ అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో ఆదివారం పనిచేశారని గుర్తు చేశారు. కింది స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని ఆయన హఠాన్మరణం యావత్ బంజారా జాతికి తీరని లోటు అని భద్రు అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న నాయక్ వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి బహుజన జేఏసీ కన్వీనర్ షేక్.నాజీమా కో కన్వీనర్ నకరెకంటి సంజీవరావు ఎల్ హెచ్ పీఎస్ నాయకులు వీరన్న నాయక్ రవీందర్ నాయక్ శ్రీనివాస్



నాయక్ రవి రమేష్ నాగరాజు వీరానారీమణుల నాయకురాళ్లు త్రివేణి జ్యోతి విజయ భవాని లక్ష్మీ, లత బహుజన జేఏసీ యూత్ అధ్యక్షుడు అఖిల్ సురేష్ నరేష్ నాయక్ తదితరులు మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరియు మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్





రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కదారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమోని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురుజాని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళపై ఫైర్ కానిస్టేబుల్ అసభ్యంగా ప్రవర్తన,ఆ పై దాడి. పోలీసులకు ఫిర్యాదు





**మోత్కూర్ క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా :** మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఫైర్ కానిస్టేబుల్ కిరాణా షాప్ నిర్వహిస్తున్న మహిళలపై దాడి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, అనాజిపురం గ్రామంలోని తన ఇంట్లో ఇరుకుల సంతోష్ లక్ష్మి అనే మహిళ కిరాణా షాపు నిర్వహిస్తుంది. శనివారం రాత్రి 10:30 సమయంలో అదే గ్రామానికి చెందిన మలిపెద్ది మహేందర్ రెడ్డి అని ఫైర్ కానిస్టేబుల్ బీర్లు ఇవ్వాలని ఇంటి దగ్గరికి వెళ్లి గొడవ చేసాడు. రాత్రి సమయంలో డోర్లు తీయకపోయేసరికి, బూతులు తిడుతూ డోర్లను తన్నడం మొదలుపెట్టాడు. ఎవరు అని సదరు మహిళ అడగ్గా, బీర్లు ఇవ్వాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశాడు. ఈ సమయంలో ఇవ్వడం కుదరదని తెగేసి చెప్పినప్పటికీ బూతులు తిట్టాడు. డోర్ తీసి, బయటికి వచ్చి, ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పడంతో ఆమెపై దాడికి తెగబడ్డాడు. నైటీలో ఉన్న మహిళపై దాడి చేసి, నైటీని చిప్పేసాడు. గొడవ చూసి భర్త బయటికి రాగా, దిక్కున చోట చెప్పుకో, నేను పోలీస్ ని, ఎప్పుడు వచ్చి అడిగిన, డోర్ తీయాలి, అడిగింది ఇవ్వాలి అని, మహిళ భర్త పై అక్కడ ఉన్న పెద్ద రాయి తీసుకుని దాడికి దిగాడు. గొడవ చూసిన ఇరువురు అక్కడి చేరుకోగా అడిగిన వారిపై కూడా దాడికి దిగాడు. బాధితురాలు 100 డైల్ చేసి, పిర్యాదు చేసింది. ఆదివారం ఉదయం బాధితురాలు పోలీస్ స్టేషన్ చేరుకొని వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసింది. మోత్కూర్ ఫైర్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న, ఫైర్ కానిస్టేబుల్ మలిపెద్ది మహేందర్ రెడ్డి నా ఇంటికి అకారణంగా వచ్చి గొడవ చేసి, నాపై దాడి చేసి, వేసుకున్న డ్రెస్సులను చింపి, అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదులు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బాధితురాలు విలేకరులకు తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

- 10 న ముత్యాలమ్మ దేవర మహెూత్సవం
- వేల సంఖ్యలో తరలిరానున్న భక్తులు....
- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు



**గుంతకల్లు, జూన్ 08( క్రైమ్ మిర్రర్ ):** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు. జూన్ 10న ముత్యలమ్మవ్వ దేవర మంగళవారం అమ్మవారి దేవరకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి తెలిపారు. దేవరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు.దేవర ఉత్సవంలో పాల్గొనే భక్తులకు తాగునీరు, వసతి, భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దేవర ఉత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులను కోరారు.


# మునుగోడు ప్రజలను నిరాశపరిచిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

- డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 08( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుండా నిరాశపరచడం కాంగ్రెస్ శ్రేణులు, మునుగోడు ప్రజలు రైతాంగము జీనించుకోలేక పోతుంది. మునుగోడు ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంతానికి మంత్రి ఉండాలని ఈ ప్రాంతం సాగు జలాలు రావాలని వైద్య, విద్య రంగము పరిశ్రమలు రోడ్లు అభివృద్ధి చెందాలంటే తరతరాల నుంచి వెనుకబడిన మునుగోడు ప్రాంతానికి మంత్రి ఉండవలసిందే అలాంటప్పుడే ఈ ప్రాంత ప్రజల రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతుందని పట్టుదల కృషి అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించిన మహానేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దురదృష్టకరమని ఏ ప్రాంత ప్రజల మనోభావాలను కాంగ్రెస్ అధిష్టానం గమనించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలలో ఈ ప్రాంతాన్ని అణు అణువునా చూశారని కరువు పీడిత ప్రాంతమైన ఈ మునుగోడు అభివృద్ధి జరగాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమవుతున్నదని అభివృద్ధి చేయాలనే తపన పట్టుదల గల నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే అని ఈ ప్రజల సంకల్పాన్ని నెరవేర్చిన వారు అవుతారని తరతరాల నుండి వెనుకబాటుతన%శీ% కరువు పీడిత ప్రాంతం రైతాంగ ఉద్యోగ పరంగా విద్యాపరంగా, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అధిష్టాన%శీ% గమనించి సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మంత్రి పదవి ఇవ్వాలని యాదాద్రి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ అధిష్టానానికి ముఖ్యమంత్రి బహిరంగ లేఖ రాయడం జరిగింది.

# సైనికుల త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత - శ్రీరాములు అందెల



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి ఎన్ రెడ్డి కాలనీ వాస్తవ్యులు, సైనికుడు వెంకట స్వామి ఇటీవల మన త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశ సరిహద్దుల్లో సేవలు అందించి తిరిగి వారి ఇంటికి చేరుకున్న సందర్భంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంకటస్వామి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత అవసరమైన సమయాల్లో సైనికుల యొక్క త్యాగం, ధైర్యం మరియు శౌర్యాన్ని గుర్తించడమే కాదు, వారు చేసిన సేవలను ప్రజలందరికీ గుర్తు చేస్తూ వారిని గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, కాలనీవాసులు చెట్టి చైతన్య, మూడవత్ వినయ్, ధారా సంతోష్, ఎం రామలింగం, శ్రీనివాస్, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సిద్ధాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో బాలికల ఉన్నత పాఠశాల టీచర్ల బడిబాట

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నేలకొండపల్లి బాలికల ఉన్నత పాఠశాల టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని టీచర్ ట్రైనింగ్ అనుభవం ఉన్న టీచర్లు పనిచేస్తున్నారని విద్యార్థులను చేర్పించాలని నేలకొండపల్లిలో కరపత్రాలు పంచుతూ బడి బాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాగాలత సునీత పాఠశాల సిబ్బంది రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్



**క్రైమ్ మిర్రర్, టేకుమట్ల:** టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులను ఈనెల జూన్ 14న భూపాలపల్లి కోర్టులో జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఫిర్యాదారులకు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులు దొంగతనాలు, భార్యాభర్తల గొడవలు, రోడ్డు ఆక్సిడెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ఛీట్ కేసులు, గేమింగ్ ఆక్ట్, చీటింగ్, భూమికి సంబంధించిన కేసులను భూపాలపల్లి జిల్లా న్యాయస్థానంలో జరిగే లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదారులు మీ యొక్క కేసులను పరిష్కరించుకోవాలని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు. లోక్ అదాలత్ వెళ్లే ఫిర్యా దారులు ఇరువురు కాంప్రమైజ్ అయి కేసులను పరిష్కరించుకోవాలి, లేనియెడల కోర్టు వేసే ఫైనుకు సరిపడ డబ్బులను, ఆధార్ కార్డు, ఒక ఫోటో వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు.

## అలయ్ బలయ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ బండారు దత్తాత్రేయ గారి ఆత్మకథ " ప్రజల కథే నా ఆత్మకథ

" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**హైదరాబాద్:** హైదరాబాద్ మాదాపూర్ శిల్పకళా వేదిక లో జూన్ 8వ తేదీన శ్రీ బండారు దత్తాత్రేయ గారి జీవితాన్ని ఆధారంగా చేసుకుని రాసిన వారి ఆత్మకథను "ప్రజల కథే నా ఆత్మకథ "శీర్షికన పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం అలయ్ బలయ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకయ్య నాయుడు గారు శ్రీ రామ్నాథ్ కోవింద్ గారు శ్రీ రేవంత్ రెడ్డి గారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీ జిష్ణు దేవ శర్మ గారు మరియు కిషన్ రెడ్డి గారు తదితర ప్రముఖులు ఈ పుస్తకావిష్కరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు పాల్గొని శ్రీ బండారు దత్తాత్రేయ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బండారు దత్తాత్రేయ గారి జీవితం ఆదర్శనీయమని ఒక ఆచరణాత్మకమని అన్నారు. బిజెపి పార్టీ తరఫున అనేక పదవుల అలంకరించిన ఆయన ప్రజల పక్షాన ఒక ఎత్తైన శిఖరం అని ప్రజల పక్కన ఒక నిలువెత్తు అండ అని అన్నారు. ప్రముఖుల జీవిత చరిత్రలు నేటి యువతకు ఆదర్శమని అలాంటి చరిత్ర మరొకటి ఈ "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కర్త బాలల అశోక్ , గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నేర్సు శ్రీధర్ యాదవ్, గొర్రెల మేకల తప్పకుండా వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భేరి చంద్రశేఖర్ యాదవ్, మరియు కేంద్ర రాష్ట్ర మంత్రివర్యులు గవర్నర్ లు అలయ్ బలయ్ టీం సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులకు పెద్ద ఎత్తున పాల్గొని గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల యాదగిరి మృతి బాధాకరం

వారి మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ,

ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 08( క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల యాదగిరి గత కొద్దిరోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముద్దంగుల నరసింహ 5,000, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి 5,000 కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ,ఎండి అక్బర్ అలీ, రాత్తిపెల్లి యాదయ్య, రాచకొండ రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, పెద్దగోని విష్ణు గౌడ్, అంతటి స్వామి గౌడ్, మహేశ్వరం విగ్నేశ్వర్, రేవలపల్లి గోపాల్, చిలువేరు చిన్న సోమయ్య,గుండమళ్ళ బాలకృష్ణ, గోల్కొండ అంజయ్య, రజక సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, అబ్బనగోని వంశీ యాదవ్,రజక సంఘం సభ్యులు ఏపూరి గోపాల్, పున్న%శీ% రాములు, ఉప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు

# మహిళపై ఫైర్ కానిస్టేబుల్ అసభ్య ప్రవర్తన,ఆ పై దాడి

బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు



**మోత్కూర్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో మహిళపై ఫైర్ కానిస్టేబుల్ దాడి చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఫైర్ కానిస్టేబుల్ కిరాణా షాప్ నిర్వహిస్తున్న మహిళ పై దాడి చేసి అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... ఇరుకుల లక్ష్మీ సంతోష్ అనే తాము తన ఇంట్లో కిరాణా షాపును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో శనివారం రాత్రి సుమారు 10:30 గంటలకు గ్రామానికి చెందిన మలిపెద్ది మహేందర్ రెడ్డి అనే ఫైర్ కానిస్టేబుల్ తమ కిరాణా షాపు వద్దకు వచ్చి బీర్లు ఇవ్వాలని అన్నాడు. అప్పటికే తాము కిరణా షాప్ ను మూసేసి నిద్రపోతున్నామని తెలిపారు. రాత్రి సమయంలో డోర్లు తీయకపోయేసరికి, ఇంటి డోర్లను తన్నుతూ బూతులు తిట్టడం మొదలుపెట్టాడు అని తెలిపారు. ఎవరు అని తను బయటకి వచ్చి అడుగగా, తన పేరు మహేందర్ రెడ్డి అని తాను ఫైర్ కానిస్టేబుల్ ను నాకు బీర్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడని అన్నారు. తాను ఈ సమయంలో ఇవ్వడం కుదరదని చెప్పిన వినకుండా అసభ్యంగా బూతులు మాట్లాడుతూ అదేపనిగా డోర్లను తన్నాడని తెలిపారు. తను చేసేది ఏమీ లేక డోర్ తీసి, బయటికి వచ్చి, మహేందర్ రెడ్డి ని తమ ఇంటి వద్ద నుండి వెళ్లిపోవాలని చెప్పడంతో తనపై దాడి చేశాడని ఆమె తెలిపారు. తను వేసుకున్న డ్రెస్సులు చినిగిపోయేలా దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. గొడవ చూసి తన భర్త బయటికి రాగా, దిక్కున్న చోట చెప్పుకో, నేను పోలీస్ ని అని తాను ఎప్పుడు వచ్చి అడిగిన డోర్ తీయాలి, అడిగింది ఇవ్వాలి అని, తన భర్త పై అక్కడ ఉన్న పెద్ద రాయి తీసుకుని దాడికి దిగాడు అని తెలిపారు. గొడవ చూసిన చుట్టుపక్కల వారు అక్కడి చేరుకోగా అడిగిన వారిపై కూడా దాడికి దిగాడని తెలిపారు. బాధితురాలు 100 డైల్ చేసి, పిర్యాదు చేశానని తెలిపారు. ఆదివారం ఉదయం బాధితురాలు పోలీస్ స్టేషన్ చేరుకొని వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. మోత్కూర్ ఫైర్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న, ఫైర్ కానిస్టేబుల్ మలిపెద్ది మహేందర్ రెడ్డి తన ఇంటికి అకారణంగా వచ్చి గొడవ చేసి, నాపై దాడి చేసి, వేసుకున్న డ్రెస్సులను చింపి, అసభ్యకరంగా ప్రవర్తించాడు కావున అతనిపై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

## హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీలో శ్రీ ఫిజియోథెరపీ క్లినిక్ ను ప్రారంభించిన-డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!

**ఎల్ బి నగర్** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలోని ఎల్లారెడ్డి కాలనీలో "%రా=× ్రానూ ని డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్లినిక్ యజమానులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా బొమ్మలు గుడి ఈ ప్రాంతంలో దినదినాభివృద్ధి చెందుతున్న కాలనీలకు సమీపంగా ఉండే విధంగా క్లినిక్ ఏర్పాటు చేశారని,ఈ సదా అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి,డాక్టర్ శ్యామల మరయు బీజేపీ నాయకులు సాయిలు గౌడ్,మోహన్ రెడ్డి, రంగారెడ్డి,వెంకటరమణ గౌడ్,నక్క రాజేష్, కిరణ్ కుమార్,సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

